విశాఖపట్టణం
శనివారం 25 ఏప్రిల్ 2026

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 91 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

స్వయం ప్రతిపత్తితో ముందుకు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు



2

# కిల్లర్ పార్టీతో జాగ్రత్త

ఆగడాలను సాగనివ్వం


నేనూ నేరగాళ్లతో పోరాడాల్సి వస్తోంది

ప్రతీ కార్యకర్తను నాయకుడుగా తీర్చిదిద్దుతా

సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

క్లస్టర్ ఇన్ చార్జిలతో కాఫీ కబుర్లలో దిశానిర్దేశం





(అమరావతి - జయజయహే)

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిల్లర్ పార్టీతో టీడీపీ నేతలు అందరూ జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, ప్రజలను ఇబ్బందులు పెడతారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల వంటి అంశాలపై సీఎం చంద్రబాబు ..మిగతా 2లో




## మళ్లీ స్పెషల్ అసెంబ్లీ

10 రోజుల పాటు నిర్వహణ

మహిళా బిల్లు వీగిపోవడంపై చర్చ

విశాఖ, విజయవాడ, తిరుపతిల్లో బహిరంగ సభలు

సమన్వయం కోసం ముగ్గురు సభ్యుల కమిటీ

సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

నేతలతో టెలికాన్ఫరెన్స్ లో చర్చ

(అమరావతి - జయజయహే)

అసెంబ్లీ సమావేశాలను రాబోయే 10 రోజుల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. అమరావతి వేదికగా జరిగిన టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , కీలక నేతలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్ర ప్రయోజనాలతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, దానిపై ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై చర్చలు నిర్వహించే అవకాశం ఉంది. మహిళా బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ మినహా మిగిలిన అన్ని పక్షాలు సానుకూలత ..మిగతా 2లో

## ఈడీ.. అలజడి

లిక్కర్ స్కామ్‌లో మళ్లీ రంగంలోకి... వైసీపీ నేతల ఇళ్లల్లో సోదాలు

చెవిరెడ్డి, రాజ్ కసిరెడ్డి, విజయసాయి నివాసాల్లో తనిఖీలు

ఏకకాలంలో 12 ప్రాంతాల్లో సోదా

(హైదరాబాద్ - జయజయహే)

మద్యం కేసులో నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు శుక్రవారం నాడు సోదాలు నిర్వహిస్తున్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు రాజ్ కెసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణ మోహన్, ఇళ్లల్లో నేటి ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ నివేదిక ఆధారంగా తిరుపతి, విజయవాడతో పాటు హైదరాబాద్‌లోనూ అధికారులు ..మిగతా 2లో

## మళ్లీ రాజకీయాల్లోకి వస్తా..!


కొత్త రాజకీయ పార్టీ రావాల్సిందే

జులైలో మీడియా రంగంలోకి

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు

(హైదరాబాద్ - జయజయహే)

మద్యం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు ముగిశాయి. హైదరాబాద్‌లోని విజయసాయిరెడ్డి ఇంట్లో దాదాపు 13 గంటలపాటు సోదాలు జరిగాయి. ఈడీ సోదాల్లో నా వద్ద ఏమీ లభించలేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. మా అమ్మ చికిత్స ..మిగతా 2లో



## వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు

రాజమండ్రి కోర్టు వద్ద అదుపులోకి

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు

సాక్షాలను ప్రభావితం చేసిన కేసులో తాజాగా అరెస్ట్

జయజయహే

వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు. తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు ..సాక్షుల్ని ప్రభావితం చేసేందుకు ప్రయత్నించిన కేసులో అదుపులోకి తీసుకున్నారు. గత మూడు రోజులుగా పరారీలో ఉన్న ఆయనను పోలీసులు రాజమండ్రి కోర్టు సమీపంలో నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్ చేశారు. ఇప్పటికే ఈ హత్య కేసులో బెయిల్‌పై ఉన్న ఆయన, తనపై ఉన్న అభియోగాల నుంచి తప్పించుకోవడానికి ..మిగతా 2లో





ఆప్ రాజ్యసభ పక్షం

## బీజేపీలో విలీనం

కమలంలో చేరిన 7 ఎంపీలు

పార్టీకీ రాజీనామా చేసిన ఎంపీ రాఘవ్ చద్దా

అదే దారిలో సంజీవ్ పాఠక్, అసోఖ్ మిట్టల్

ఆమ్ ఆద్మీ పార్టీలో ప్రకంపనలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ లేని విధంగా అతిపెద్ద సంక్షోభం నెలకొంది. ఆ పార్టీకి చెందిన కీలక నేత, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తన పదవికి, పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరుతున్నట్లు శుక్రవారం ప్రకటించారు. కేవలం ఆయనొక్కరే కాకుండా, రాజ్యసభలోని ఆప్ సభ్యులలో 2/3 వంతు మంది మొత్తం 10 మందిలో 7 గురు తమను తాము బీజేపీలో విలీనం చేసుకుంటున్నట్లు ప్రకటించడం దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. సంజీవ్ పాఠక్, అశోక్ మిట్టల్ వంటి ఉద్ధండులు కూడా చద్దా బాటలోనే పయనించారు. ఫిరాయింపుల ..మిగతా 2లో

## మేం బానిసలుగా బతకాలా

ఎన్నికల్లో గెలిపించడానికి ఎస్సీలు కావాలా

అధికారంలో వాటా అడిగితే తొక్కేస్తారా

గంగాధర నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలు

టీడీపీకి మరో తలనొప్పి కుంపటి

(చిత్తూరు - జయజయహే)

గంగాధర నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే థామస్ తన నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ ఎమ్మెల్యేలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారని, కొందరిలో దళితులంటే చులకన భావం ఉందని ఆయన బహిరంగంగానే నిలదీశారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్నికలప్పుడు ఖర్చు పెట్టే ఎస్సీలు కావాలి, గెలిపించే ఎస్సీలు కావాలి.. కానీ అధికారంలో వాటా ఇవ్వమంటే మాత్రం తొక్కేయాలా ఇదెక్కడి న్యాయం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎస్సీలు ఎప్పటికీ బానిసలుగానే ఉండాలనే భావన కరెక్ట్ కాదని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే థామస్ ఇంత ఘాటుగా స్పందించడానికి గంగాధర నెల్లూరులో నెలకొన్న రాజకీయ పరిస్థితులే ప్రధాన కారణమని తెలుస్తోంది. నియోజకవర్గంలో టీడీపీలోని ఒక వర్గం ఎమ్మెల్యేకు సహకరించకుండా, సమాంతరంగా



పాలన సాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా పనుల కేటాయింపు, అధికారుల బదిలీలు మరియు స్థానిక నిర్ణయాల్లో తనను కాదని ఇతర సామాజిక వర్గాలకు చెందిన నేతలు పెత్తనం చేస్తున్నారని ఆయన భావిస్తున్నారు. మరే ఇతర కులాల్లో ..మిగతా 2లో

## పేటీఎం బ్యాంక్ లైసెన్స్ రద్దు

కార్యకలాపాలు ముగించాల్సిందే

తక్షణమే అమల్లోకి ఆదేశాలు

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటన




(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దయింది. ఈ మేరకు ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. శుక్రవారంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కార్యకలాపాలు ముగించాలని ఆదేశించింది. బ్యాంక్ వ్యవహారాలు బ్యాంకుతోపాటు డిపాజిటర్ల ప్రయోజనాలకు హాని కలిగించేలా ఉండటంతో లైసెన్స్ రద్దు చేసినట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ ఉత్తర్వులు తక్షణమే ..మిగతా 2లో

For a pure tomorrow.. జయజయహే

# కిల్లర్ పార్టీతో జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి...



మార్గనిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతామని... కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరించారు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి వచ్చిందనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు బరితెగింపు వంటి అంశాలను ప్రస్తావించారు. అవకాశాలను ఉపయోగించుకుని కార్యకర్తలు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తే ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. 2019లో వైసీపీ గెలిచాక ఏపీలో అభివృద్ధి జరగలేదని ప్రస్తావించారు. తనను అరెస్టు చేసినా, పార్టీని ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నానని స్పష్టం చేశారు.

రాజకీయాలను దాటి సామాన్య ప్రజలను కూడా జగన్ హయాంలో ఇబ్బందులకు గురి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తు చేయాలని అన్నారు. మనం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడంతోపాటు.. కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం పడే కష్టలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీలో కార్యకర్తలే అధినేతలని.. పార్టీ కూడా కార్యకర్తలను అలాగే గౌరవిస్తోందని స్పష్టం చేశారు. అన్యాయం జరిగిందని జగన్ రెడ్డి పరామర్శకు వెళ్తారని... కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపేస్తారని... కానీ తన కారు కింద పడిపోయిన కార్యకర్తను మాత్రం ఎందుకు పరామర్శించరని ప్రశ్నించారు. కడపలో సొంత పార్టీ కార్యకర్తనే హత్య చేశారని ఆరోపించారు. కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ప్రభుత్వ భూములను దోపిడీ చేశారని ఆగ్రహించారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే వైసీపీ కార్యకర్తను చంపేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వాళ్ల అనుచరులను వాళ్లే చంపుకుని నేరం తమపై నెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. తన జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని.. ఇది తనకు కొత్తగా ఉందని తెలిపారు. ఎన్నికలయ్యేదాకా మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను వాడుకున్నారని... అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలని జగన్ చెల్లెలు వైఎస్ సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా ఉండమని ఆమెను కూడా బెదిరించారని ఆగ్రహించారు. ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా..? అని మండిపడ్డారు. వైసీపీ సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ లాంటి పార్టీని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని గొడ్డలి పార్టీ ఎమ్మెల్సీ హత్య చేశారని.. కోర్టులో సాక్ష్యం చెప్పినవారిని కూడా బెదిరించారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు కేడర్ వివరిస్తూనే ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.



## ఆప్ రాజ్యసభ పక్షం
# బీజేపీలో విలీనం

మొదటి పేజీ తరువాయి...

నిరోధక చట్టం నుండి తప్పించుకునేందుకు రాఘవ్ చద్దా బృందం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం, ఒక పార్టీకి చెందిన 2/3 వంతు సభ్యులు మరో పార్టీలో విలీనమైతే వారి సభ్యత్వాలకు ఎలాంటి ముప్పు ఉండదు. ఈ నిబంధనను ఆసరాగా చేసుకుని, ఏడుగురు ఎంపీలు సంతకాలు చేసిన పత్రాలను రాజ్యసభ చైర్మన్‌కు సమర్పించారు. ఈ జాబితాలో రాఘవ్ చద్దా, సంజీవ్ పాఠక్, అశోక్ మిట్టల్‌తో పాటు స్వాతి మలివాల్, హర్భజన్ సింగ్, రాజేందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ ఉన్నట్లు సమాచారం. ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా భావోద్వేగంగా మాట్లాడారు. 15 ఏళ్ల నా సమయాన్ని, రక్తాన్ని ధారపోసి ఈ పార్టీని నిర్మించాను. కానీ నేడు ఆప్ తన ప్రాథమిక సూత్రాలు, విలువలకు తిలోదకాలిచ్చింది. ఇది ఇప్పుడు దేశ ప్రయోజనాల కోసం కాకుండా, కేవలం వ్యక్తిగత లాభాల కోసం పనిచేస్తోంది. గత కొన్ని ఏళ్లుగా నేను ఒక రాంగ్ పార్టీలో ఉన్న రైట్ పర్సన్‌ని అని నాకు అనిపించింది. అందుకే నేడు ఈ నిర్ణయం తీసుకున్నాను అని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో పార్టీ నాయకత్వానికి, రాఘవ్ చద్దాకు మధ్య పెరిగిన దూరం ఈ పరిణామానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి చద్దాను తొలగించి, ఆ స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించడం పెద్ద దుమారం రేపింది. అయితే, ఇప్పుడు చద్దా , మిట్టల్ ఇద్దరూ కలిసి బీజేపీలో చేరుతున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని అభివృద్ధి పథంలో తాము భాగస్వాములు కావాలని భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఒకేసారి ఏడుగురు రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వానికి కోలుకోలేని దెబ్బ. ముఖ్యంగా పంజాబ్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆరుగురు ఎంపీలు ఈ బృందంలో ఉండటం ఆ రాష్ట్ర రాజకీయాల్లో ఆప్ పట్టు కోల్పోతోందన్న సంకేతాలను ఇస్తోంది.

# ఈడీ.. అలజడి


మొదటి పేజీ తరువాయి...

తనిఖీలు చేపట్టారు. మద్యం కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితులు, నిందితులైన మాజీ ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలే లక్ష్యంగా హైదరాబాద్, తిరుపతిలోని 12 ప్రాంతాల్లో ఈడీ హైదరాబాద్ యూనిట్ భారీ సోదాలు నిర్వహించింది. ఇప్పటికే నమోదైన ఈసీఐఆర్ ఆధారంగా ఇది రెండో విడత దర్యాప్తు అని, సోదాల సమయంలో కీలక ఆస్తి పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఐటీ సలహాదారు రాజ్ కేసిరెడ్డి వంటి ప్రముఖులపై ఈడీ తీవ్ర ఆరోపణలు చేసింది. విజయసాయి రెడ్డి మద్యం సరఫరా ఆర్డర్లను ప్రభావితం చేశారని, చెవిరెడ్డి నిధుల తరలింపు, విదేశీ పెట్టుబడుల వ్యవహారాలను పర్యవేక్షించారని ఈడీ పేర్కొంది. అలాగే మాజీ సీఎం జగన్ మాజీ కార్యదర్శి ధనంజయ రెడ్డి మద్యం కొనుగోలు వ్యవస్థల్లో మాన్యువల్ మార్పులు చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు సిట్, ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ మొత్తం కుంభకోణానికి రాజ్ కేసిరెడ్డి ప్రధాన సూత్రధారి అని ఈడీ గుర్తించింది. ఏపీఎస్‌బీసీఎల్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని, మాన్యువల్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్ ద్వారా కొన్ని బ్రాండ్లకు అధిక ధరలు కల్పించి భారీగా కిక్‌బ్యాక్‌లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు ₹3,200 కోట్ల నేరపూరిత ఆదాయాన్ని ఆదన్, లీలా డిస్టిలరీస్, ఇతర రియల్ ఎస్టేట్ సంస్థల ద్వారా మనీలాండరింగ్ చేశారని, కుటుంబ సభ్యుల పేర్లతో ఆస్తులు కొనుగోలు చేసి అసలు యాజమాన్యాన్ని దాచిపెట్టారని ఈడీ తన నివేదికలో వెల్లడించింది. వీరితో పాటు ఓఎస్‌డీ కృష్ణమోహన్ రెడ్డి మధ్యవర్తిగా వ్యవహరించగా, ట్యాగ్ డెవలపర్స్ యజమాని తాళ్ల అవినాష్ గౌడ్, ముప్పిడి అవినాష్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి వంటి వారు నిధుల మళ్లింపు, తయారీదారులతో సమన్వయం వంటి కీలక బాధ్యతలు నిర్వహించినట్లు ఈడీ సోదాల్లో ఆధారాలు లభించాయి. ఈ పరిణామాలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి.

గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా జరిగిన భారీ మద్యం కుంభకోణంలో ఈడీ 442 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను ఇటీవల జప్తు చేసింది. మద్యం సేకరణ, సరఫరా, విక్రయాల్లో నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి ప్రభుత్వ ఖజానాకు వేల కోట్లు గండి కొట్టారని ఈడీ తన దర్యాప్తులో నిర్ధారించింది. డిజిటల్ చెల్లింపులను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టి, కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు నిర్వహించడం ద్వారా భారీ ఎత్తున నల్లధనం పోగుచేశారని గుర్తించారు. ఈ అక్రమ నిధులను వివిధ బినామీ సంస్థల ద్వారా స్థిరాస్తులుగా మార్చినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి, వాసుదేవ రెడ్డిలు కీలక పాత్రధారులుగా ఉన్నారని ఈడీ పేర్కొంది. గత ప్రభుత్వంలో వీరు రాష్ట్ర మద్యం పాలసీని తమకు అనుకూలంగా మార్చుకుని అక్రమాలకు తెరలేపారు. తమకు కావాల్సిన కంపెనీలకే మద్యం సరఫరా కాంట్రాక్టులు దక్కేలా చేయడం, తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని సామాన్యులకు అధిక ధరలకు విక్రయించడం ద్వారా వచ్చిన వేల కోట్ల కమిషన్లను దారి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వ్యవస్థలను అడ్డం పెట్టుకుని సాగించిన ఈ భారీ దోపిడీలో బినామీ కంపెనీల నెట్‌వర్క్ కీలకంగా మారిందని ఈడీ గుర్తించింది. మద్యం సిండికేట్లుగా ఏర్పడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, వ్యక్తిగత లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టారని ఈడీ పేర్కొంది. ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే అంశంపై ఈడీ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# పేటీఎం బ్యాంక్ లైసెన్స్ రద్దు

మొదటి పేజీ తరువాయి...




అమలులోకి వస్తాయని వెల్లడించింది. మూసివేత ప్రక్రియలో భాగంగా అప్పులు తిరిగి చెల్లించేందుకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ వద్ద తగినన్నీ నిధులు ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. కొత్త ఖాతాదారులను చేర్చుకోకుండా, నూతన డిపాజిట్లు స్వీకరించకుండా ఇదివరకే నిషేధం విధించింది. 2022 నుంచే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై చర్యలు చేపట్టిన ఆర్బీఐ, బ్యాంకింగ్ కార్యకలాపాలకు సంబంధించి పదేపదే పర్యవేక్షక ఆందోళనలు తలెత్తడంతో 2024లో ఆంక్షలను కఠినతరం చేసింది.

# మళ్లీ స్పెషల్ అసెంబ్లీ

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం, విపక్షాలు చేసిన ద్రోహంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం , కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. ఇందులో టీడీపీ తరపున రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ తరపున పీవీఎన్ మాధవ్, జనసేన తరపున మంత్రి నాదెండ్ల మనోహర్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కార్యక్రమాలను రూపొందించనున్నారు. ప్రతి ఎమ్మెల్యే తమ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రెస్ మీట్లు ఏర్పాటు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రాముఖ్యతను, కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు ఆదేశించారు. దీనికి తోడు, రాబోయే రోజుల్లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లో భారీ బహిరంగ సభలను నిర్వహించాలని టెలి కాన్ఫరెన్స్‌లో నిర్ణయించారు. ఈ సభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే కాకుండా, ప్రభుత్వ లక్ష్యాలను స్పష్టంగా వివరించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి కోరారు. టీడీపీ, జనసేన, మరియు బీజేపీ నేతలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యంగా మహిళా సాధికారత దిశగా తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు కూడగట్టాలని సూచించారు. 10 రోజుల్లో ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు

మొదటి పేజీ తరువాయి...



సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారని.. సాక్షులు స్వయంగా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. కేసును నీరుగార్చే ఉద్దేశంతో సాక్షులను బెదిరించడమే కాకుండా, వారికి భారీగా నగదు ఆశ చూపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో ఆయనపై అదనంగా మరో క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ ప్రక్రియలో పోలీసు శాఖలోని అంతర్గత కుమ్మక్కులు బయటపడటం కలకలం రేపింది. సాక్షులను బెదిరించిన వ్యవహారంలో మూడు రోజుల క్రితమే పోలీసులు ఆయనను పట్టుకోవాల్సి ఉండగా, అప్పటి విచారణాధికారి అనంతబాబుకు ముందస్తు సమాచారం చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నిందితుడికి సహకరిస్తూ పోలీసుల కళ్లు గప్పి ఆయన పరారీ కావడానికి సదరు అధికారి పరోక్షంగా తోడ్పడ్డారని ప్రభుత్వం గుర్తించింది. ఈ డబుల్ గేమ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నతాధికారులు, ఆ అధికారిని తక్షణమే విధులనుంచి తొలగించి వీఆర్ కు పంపారు.ల కేసు దర్యాప్తు బాధ్యతలను కొత్త అధికారికి అప్పగించిన వెంటనే పోలీసుల వ్యూహం పూర్తిగా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వర్గాల సహకారంతో అనంతబాబు కదలికలను నిశితంగా గమనించారు. ఆయన రాజమండ్రి కోర్టుకు హాజరయ్యేందుకు వస్తున్నారనే పక్కా సమాచారంతో ఎస్పీ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కోర్టు పరిసరాల్లో మఫ్టీలో ఉన్న పోలీసులు, అనంతబాబు అక్కడకు చేరుకోగానే ఒక్కసారిగా చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల పరారీకి తెర దించుతూ ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతబాబు ఈ కేసులోని నలుగురు కీలక సాక్షులకు ఒక్కొక్కరికి 3 లక్షల చొప్పున ఇచ్చేందుకు బేరసారాలు సాగించినట్లు ఆధారాలు లభించాయి. డబ్బుతో లొంగకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని సాక్షులను భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలుస్తోంది. హత్య కేసులో తన మెడకు ఉచ్చు బిగుస్తుండటంతో, సాక్ష్యాలను తుడిచిపెట్టేందుకు ఆయన చేసిన ఈ ప్రయత్నం ఇప్పుడు రివర్స్ అయ్యింది. ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీని విచారించి, ఈ కుట్రలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. మరో వైపు ఈ కేసును కొట్టి వేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. అలాగే ఆయన బెయిల్ రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా పిటిషన్ దాఖలు చేశారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

## స్వయం ప్రతిపత్తితో ముందుకు
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు

(అమరావతి - జయజయహే)



పంచాయతీరాజ్ వ్యవస్థ నూతన దిశగా ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు. గ్రామ స్వరాజ్యం దిశగా ఏపీ వేగంగా అడుగులు వేస్తోందని.. స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగుతోందన్నారు. గ్రామ సభలకు పూర్వవైభవం వచ్చిందని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ సమన్వయంతో గ్రామ సభలు, పల్లె పండుగ 1.0 ఽ 2.0 విజయవంతం అయ్యాయని అన్నారు. స్వచ్ఛ రథాలు, ఎస్‌ఎల్‌ఆర్‌ఎమ్ కార్యక్రమాలు, మ్యాజిక్ డ్రైన్స్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ గ్రామ స్వరాజ్యం యాత్రలో భాగస్వాములైన ప్రజలకు, సర్పంచ్‌లకు, వార్డ్ సభ్యులకు, పంచాయతీరాజ్ అధికార యంత్రాంగానికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మళ్లీ రాజకీయాల్లోకి వస్తా..!

మొదటి పేజీ తరువాయి...

కోసం రూ.6 లక్షల ఉంచుకున్నానని ఈ సందర్భగా విజయసాయిరెడ్డి అధికారులకు వెల్లడించారు. ఈడీ అధికారులు నన్ను విచారణకు పిలిచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు జులైలో మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని విజయసాయిరెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం గమనార్హం. త్వరలో మీడియా రంగంలోకి వస్తానని ఆయన వివరించారు. ఏపీలో మరో రాజకీయపార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వారు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. వైఎస్సార్సీపీ నేతలు ఇకనైనా ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలనే అభిప్రాయాన్ని విజయసాయిరెడ్డి వ్యక్తం చేశారు.

# మేం బానిసలుగా బతకాలా

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యేలు తప్పులు చేయడం లేదా? కేవలం ఎస్సీ ఎమ్మెల్యేలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? అని థామస్ ప్రశ్నించారు. గంగాధర నెల్లూరులో గత కొంతకాలంగా ద్వితీయ శ్రేణి నాయకత్వానికి, ఎమ్మెల్యేకు మధ్య గ్యాప్ పెరిగిందని సమాచారం. పార్టీ కోసం కష్టపడిన వారిని కాదని, కొందరు ఆధిపత్య సామాజిక వర్గాల నేతలు తన అధికారాలకు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే మేము కేవలం ఓట్లు వేయడానికేనా? అధికారంలో ఉండకూడదా? అన్న ప్రశ్నను ఆయన సంధించారు. ఇప్పటికే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కోనేటి ఆదిమూలం కుమారుడు ఇలా వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మరో అధికార పార్టీ ఎమ్మెల్యే ఇలా వివక్షపై గళమెత్తడం టీడీపీ అధిష్టానానికి ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే ఈ వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని ప్రభుత్వంపై సోషల్ మీడియాలో విమర్శలు వినిపిస్తున్నాయి. థామస్ వ్యాఖ్యల వెనుక ఉన్న అంతర్గత పోరును చక్కదిద్దకపోతే, అది ఇతర ఎస్సీ నియోజకవర్గాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# టీడీపీ జాతీయ ఉపాధ్యక్షునిగా మహమ్మద్ నజీర్ నియామకం

### ఆరిలోవ ముస్తఫా మస్జిద్‌లో అపూర్వ ఘన సన్మానం

**విశాఖపట్నం జయ జయహే**

విశాఖపట్నం ఆరిలోవ ముస్తఫా మస్జిద్‌లో విశేష వేడుకలు -- ముస్లిం మైనార్టీల ఆనందోత్సాహం, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ ఉపాధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ నజీర్ కు విశాఖపట్నం ఆరిలోవలోని పవిత్ర ముస్తఫా మస్జిద్ ప్రాంగణంలో అద్భుతమైన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జుమా ప్రార్థనల అనంతరం ముస్తఫా మస్జిద్ ఆవరణం నిండా భక్తి, ఆనందం, గౌరవ భావాలు వెల్లివిరిశాయి. ముస్తఫా మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మస్జిద్‌లోని మత పెద్దలు నజీర్ గారి విజయవంతమైన రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక దువాలు చేసి ఆశీర్వదించారు. ఆ తరువాత పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి, ఘనంగా



సత్కరించారు. ఈ సందర్భంగా మస్జిద్ ప్రెసిడెంట్ యాసిన్ బాబా, సెక్రటరీ మొహమ్మద్ తాజ్, షేక్ సుభాని, అలాగే ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ కాలేషా, సెక్రటరీ అక్బర్ అలీ, కమల్ బాషా, షేక్ సర్దార్, షేక్ బాషా, ఎండి రహీం, తాజుద్దీన్ సర్దార్ తదితర ప్రముఖులు పాల్గొని నజీర్ కు అభినందించారు. మహమ్మద్ నజీర్ నియామకాన్ని ముస్లిం మైనార్టీ సమాజం గర్వకారణంగా భావిస్తూ ఉత్సాహంగా స్వాగతించింది. ముస్తఫా మస్జిద్ ప్రాంగణం మొత్తం అభినందనలతో మార్మోగింది. ఆయన నాయకత్వంలో మైనార్టీ విభాగం మరింత బలోపేతం అవుతుందని, ముస్లిం సమాజానికి మరింత న్యాయం జరుగుతుందని పెద్దలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పార్టీ యువనేత మరియు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల తన నిబద్ధతను మరింత బలపరచుకొని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. అలాగే మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం, విద్యా పురోగతి, ఉపాధి అవకాశాల పెంపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం మైనార్టీలలో పార్టీకి మరింత ఆదరణ పెంచడానికి తన వంతు కృషి కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ ఘన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతూ, నజీర్ గారి నాయకత్వంపై విశ్వాసం, ముస్లిం మైనార్టీల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించింది.





# డ్రగ్స్ వద్దు బ్రో

### సీఐ తిలక్ నేతృత్వంలో నిడదవోలులో భారీ అవగాహన ర్యాలీ

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు నిడదవోలు పట్టణ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. "డ్రగ్స్ వద్దు బ్రదర్" అనే నినాదంతో గణపతి సెంటర్ నుండి గణేష్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు, సమాజంపై పడే దుష్ప్రభావాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ అనే ముప్పు నుంచి దూరంగా ఉండాలని సూచించారు. మంచి అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను సాధించవచ్చని తెలిపారు. ర్యాలీ మొత్తం పోలీసులు ముందుండి నడిపిస్తూ ప్రజలకు నినాదాలు చేస్తూ చైతన్యం కల్పించారు. "డ్రగ్స్ వద్దు -- జీవితం ముద్దు", Say No to Drugsμμ వంటి నినాదాలు ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో సీఐ తిలక్ ఆధ్వర్యంలో ఎస్సై జయరాజు, ఏఎస్సై ప్రసాద్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి, డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలను వివరించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక యువత, వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసులకు సహకారం అందించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.



# హుకుంపేటలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**హుకుంపేట: జయ జయహే.**

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట గ్రామపంచాయతీ సచివాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ హుకుంపేట మండలం ఎంపీడీవో రమాదేవి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం మన దేశ ప్రజాస్వామ్యం వ్యవస్థ లో అత్యంత కీలక మైన ప్రాథమిక మైన గ్రామ పంచాయతీల ప్రాముఖ్యత ను గుర్తు చేస్కునే రోజు అని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు గన్న 'గ్రామ స్వరాజ్యం 'సాకారం కావాలంటే మన పంచాయతీ లు పటిష్టంగా ఉండాలి అని, స్థానిక సమస్యలు ను స్థానికంగానే పరిష్కారించుకుంటూ, గ్రామ అభివృద్ధి లో ప్రజలు భాగస్వామ్యం ని పెంచే వ్యవస్థ ఏ ఈ పంచాయతీ రాజ్ అని, పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని స్ట్రీట్ లైట్స్,నీరు, డ్రైనేజ్, పారిశుధ్యము విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని స్పెషల్ ఆఫీసర్ ని ఆమె కోరారు... అనంతరం స్పెషల్ ఆఫీసర్ ని అందరు కలిసి శాలువా తో సన్మానించారు... ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీఓ రమాదేవి,మాజీ సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ,ఎంపీటీసీ కొమ్మ రమ, సెక్రటరీ సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది, ఆశలు, అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు..



# అప్పన్న భూములు లీజ్‌కివ్వడం శుభ పరిణామం

### సీఎం, లోకేష్, భరత్‌లకు అభినందనలు తెలిపిన పాశర్ల

**జయజయహే**

సింహాచలం, ఏప్రిల్ 24, జయ జయహే : సింహాచలం దేవస్థానానికి చెందిన సుమారు 161 ఎకరాల భూమిని గూగుల్ సంస్థకు లీజ్ ఇవ్వడం ద్వారా 11 సంవత్సరాల్లో సుమారు ₹300 కోట్ల ఆదాయం రావడం ఒక మంచి ఆలోచనే అని ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు పాశర్ల ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విశాఖ ప్రజల తరపున సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. చాలా సంవత్సరాలుగా సింహాచలం భూములు ఆక్రమణలకు గురయ్యాయని, కానీ మొదటిసారిగా దేవుడికి ప్రతి సంవత్సరం సుమారు ₹26 కోట్ల 45 లక్షల స్థిర ఆదాయం వచ్చేలా గూగుల్ సంస్థకు లీజ్ ఇవ్వడం చాలా మంచి నిర్ణయంగా పేర్కొన్నారు. దేవుడి భూమి అపారం, దాన్ని సద్వినియోగం చేయడం అభినందనీయమని వెల్లడించారు. లీజ్ కివ్వడం పెద్ద ఘోరం అన్నట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం వారికి ఆ నైతిక హక్కు లేదన్నారు. ఎందుకంటే, గతంలో ఎంపీ విజయసాయి రెడ్డి, సంచయిత గజపతిరాజుని తీసుకువచ్చి, వైసీపీ ప్రభుత్వంలో గోశాలలోని గోవులను తొలగించి, సుమారు 35 మంది గోపాలకులను బయటకు పంపించి, ఆ 106 ఎకరాల భూమిని ఆక్రమించి దీర్ఘకాల లీజ్‌పై వ్యాపారం చేయాలని ప్రయత్నించారని, దాన్ని తాము తెలుగుదేశం పార్టీ తరపున సమర్థవంతంగా అడ్డుకున్న ఫలితంగానే నేడు అప్పన్న స్వామి కి గోశాల మిగిలిందన్నారు. సెంట్రల్ జైలు పక్కనుండి, గోల్ఫ్ కోర్ట్ ఎదురుగా ఉన్న సుమారు 161 ఎకరాల భూమిని గూగుల్‌కు ఇస్తున్నారని. ఇది వ్యవసాయం చేయని, మొక్కలు లేని ఖాళీ భూమి అని అలాంటి భూమిని ఆదాయ వనరుగా మార్చడం సరైన నిర్ణయంగా తెలిపారు. ఇలాంటి విషయంపై అజ్ఞానం చూపించడం తగదని వైసీపీ నేతలకు చురక లంటించారు. అప్పుడు మీ పార్టీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు సీతమ్మధారలో ₹10 కోట్ల విలువైన భూమి విషయంలో ఏమి చేశారు?..అలాగే మాధవధారలో సనపల వారి కుటుంబం దేవుడికి దానం చేసిన సుమారు ₹50 కోట్ల విలువైన భూమిపై, నో ఆబ్జెక్షన్ లెటర్ ఉపయోగించి ఆ భూమిని వర్మకి దారాదత్తం చేసినప్పుడు మీరు ఏమి చేశారు? మీ పార్టీ మంత్రి తమ్ముడికి భైరవవాక దగ్గర చాలా తక్కువ ధరకు 33 సంవత్సరాల లీజ్‌పై భూములు ఇచ్చి, ఇప్పటికీ దేవుడికి డబ్బులు సరిగా చెల్లించకుండా ఆ భూములను తనఖా పెట్టుకున్నప్పుడు మీరు ఏమి చేశారు? కప్పరాడలో గోడ కట్టే పేరుతో మూడు ఎకరాల దేవుడి భూమిని ఆక్రమించినప్పుడు మీరు ఏమి చేశారు...విజయసాయి రెడ్డికి అనుకూలంగా ఉన్న కాశీ విశ్వనాథ్ బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లో విలువైన భూమిలో అపార్ట్‌మెంట్ నిర్మించినప్పుడు మీరు ఏమి చేశారని వైసీపీ నేతలకు ప్రశ్నలు కురిపించారు.



# ఘనంగా సత్య సాయి ఆరాధన ఉత్సవాలు

**మాడుగుల,ఏప్రిల్ 24 జయ జయ హే**

మాడుగుల శ్రీ సత్య సాయి మందిరంలో శుక్రవారం స్వామి వారి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో ఉదయం ఓంకార సుప్రభాత సేవా,నగర సంకీర్తన, సాయి గాయత్రి 108 జప కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బస్టాండ్ వద్ద బాటసారులకు మజ్జిగ పంపిణీ,పేదలకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సమితి కన్వీనర్ కే శ్రీనివాసరావు,మందిరం ఇంచార్జి ఆర్ రామకొండ, పుట్టా బలరాం,మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.




# చోడవరంలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు

**చోడవరం ఏప్రిల్ 24 జయ జయహే**

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు శుక్రవారం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో గనక నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండిఓ ఆంజనేయులు మాట్లాడుతూ 1992లో 72వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చిందని చెప్పారు అప్పటినుంచి కూడా ఈ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, ఉపాధ్యక్షుడు బైనా ఈశ్వరరావు ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సత్కరించారు. పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలు నిర్వహించారు.

# గోవాడ ఫ్యాక్టరీని భ్రష్టు పట్టించారు

### సమాధానం చెప్పకపోతే పోరాటం తప్పదు

### ప్రజా ఆరోగ్యాన్ని ప్రైవేటుపరం చేస్తే ఊరుకోనేది లేదు

### విశాఖలో భూములు బాబు బంధువులకు భూములు దారా దత్తం

### విలేకరుల సమావేశంలో మండిపడ్డ విపక్ష నేత బొత్స

**చోడవరం ఏప్రిల్ 24 జయ జయహే**



సుమారు మూడు నియోజకవర్గాల పరిధిలో వేలాదిమంది రైతన్నలకు అన్నం పెట్టే గోవాడ షుగర్ ఫ్యాక్టరీని కోటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని శాసన మండలి విపక్ష నేత, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం అయన చోడవరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. గత ఐదేళ్ల తమ పార్టీ పాలనలో కోట్ల రూపాయలు అందించి ఫ్యాక్టరీని నిలబెట్టి రైతులను కార్మికులను ఆదుకొన్నమని చెప్పారు. మరి ఎన్నికల ముందు ఫ్యాక్టరీని బాగు చేస్తామని దూరమైపోయింది వస్తామని ప్రగల్బాల్ పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పుడు ఏం చెప్తారు అని ప్రశ్నించారు. ప్రభుత్వ ద్వంద్వ విధానాలమూలంగా రైతులు కార్మికులు రోడ్డును పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి ఏం చేస్తారు అన్నదానిమీద వివరణ ఇవ్వకపోతే త్వరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన, ప్రజాపక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. చివరకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గురించి ఆలోచించే నాయకుడు కూటమిలో కరువయ్యారని 36 కోట్ల బకాయిలు వేతనాలు ఎలా చెల్లించాలి కూడా ఆలోచించడం లేదని విమర్శించారు. అసలు ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ పరిపాలన గాలికి వదిలి ఎవరు మట్టుకు వారు తిరుగుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో, ఈ ప్రభుత్వంలో నెలకొన్న ఫ్యాక్టరీ పరిస్థితి గురించి సంబంధిత ఫ్యాక్టరీ ఎండిని అడిగితే చెబుతారని అన్నారు. గురువింద గింజ సామెత లాగా బాబు వ్యవహారం ఉందన్నారు. కేవలం తమకున్న పేపర్లు టీవీల ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని చేసింది మాత్రం ఏమీ లేదని విమర్శించారు. ఉపాధి పనుల విషయంలో కూడా కూలీల వద్ద వివక్ష చూపుతున్నారని, ఒకవారం ఒక జట్టుకు పనులు కల్పిస్తే మరో వారం మరో జట్టుకు పనులు కనిపిస్తున్నారని పూర్తిస్థాయిలో ఎవరికీ పనులు కల్పించడం లేదని మండిపడ్డారు. మహిళలందరినీ పారిశ్రామిక వేతనం చేస్తామని ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని చెబుతున్న బాబు అసలు పారిశ్రామికవేత్తలుగా ఎలా తయారు చేస్తారని ఏం ప్రణాళిక ఉందని ప్రశ్నించారు. ఇక జిల్లా ఇంచార్జ్ మంత్రి ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో ఏ శాఖ పనితీరు ఎలా ఉందో పర్యవేక్షణ లేదన్నారు. మేము విమర్శలు చేయడం లేదని వాస్తవాలను చెబుతున్నామని బొత్స అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆక్రములకు అడ్డ అదుపు లేకుండా పోయిందని, విశాఖలో 5000 కోట్ల రూపాయలు విలువచేసే భూమిని బాబు బంధువు లోకేష్ తోడల్లుడు అయినా గీతం యాజమాన్యానికి కట్టబెట్టిందని మండిపడ్డారు. అసలు ప్రభుత్వం భూములు వద్ద బోర్డులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు అనేది అర్థం కావడం లేదని, అధికారిక కార్యక్రమాల్లో ప్రతిపక్ష పార్టీలను విమర్శించడంలో అర్థం లేదన్నారు. ఎప్పటికైనా మీ తిట్లే మాకు దీవెనలు అని రానున్న రోజులు మాకు మంచి జరుగుతాయని చెప్పారు. అలాగే ప్రజా ఆరోగ్యాన్ని అందించాల్సిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారని దానికి మేము అంగీకరించమన్నారు. అసలు ప్రజలకు ఆరోగ్యాన్ని పెంచాల్సిన ప్రభుత్వం వాటినే ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడం ఏంటని ప్రశ్నించారు. అదే జరిగితే తాము వల్ల అధికారంలోకి వచ్చాక వాటిని ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఈ రెండేళ్ల పాలనలో 3,52,000 కోట్ల రూపాయలు అప్పులు చేసిన బాబు ప్రభుత్వం వాటిని దేనికి ఖర్చు పెట్టారనీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అప్పులు, తప్పులు తప్ప ఏం కనిపించట్లేదు అన్నారు. సంపద సృష్టిస్తాం చెబుతున్న ప్రభుత్వం ఎలా సృష్టిస్తారని ప్రశ్నించారు పాలన గాలికి వదిలిపెట్టి ప్రగల్బాలు చెబుతున్నారని మండిపడ్డారు. రైల్వే జోన్ కోసం అమర్నాథ్ దీక్ష చేస్తే జైలు శిక్ష ఏంటో ప్రశ్నించారు. తాము కోర్టులను గౌరవిస్తామని, నిరాహార దీక్షలు చేసి తప్పా అని ప్రశ్నించారు. మరి అలా అయితే ప్రత్యేక ఆంధ్ర కోసం అమరజీవి ఆమరణ దీక్ష చేశారని, స్టీల్ ప్లాంట్ కోసం తనేటి విశ్వనాథం దీక్ష చేశారని, మరి అందరూ ఎన్నో దీక్షలు చేశారని కానీ అమర్నాథ్ కే శిక్ష ఎందుకని ప్రశ్నించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని జగన్ ను భజన చేయడమే ప్రభుత్వానికి లక్ష్యంగా మిగిలిందని ప్రజల సంఖ్యామాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. సంఖ్యామాన్ని సంక్షోభాన్ని కూడా వారు అనుకూలంగా మలాచూ కుంటున్నారని ఈ నేపథ్యంలో ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరు అమ్మవారి జాతర తేదీలు మార్చడంలో అంతర్వేంటని ప్రశ్నించారు. భగవంతుని కూడా తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని, దేవుడి దగ్గర రాజకీయం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఇది సరైన విధానం కాదన్నారు. రాష్ట్రంలో 40 శాతం ఓట్ల సాధించుకున్న తాము ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, త్వరలో గోవాడ ఫ్యాక్టరీ కోసం వివరణ ఇవ్వకపోతే ఉద్యమం తప్పదని బొత్స హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఉపముఖ్యమంత్రి బూడీ ముత్యాల నాయుడు, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మాజీ మంత్రి బాలరాజు, గపలురు నాయకులు మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



# బెంగాల్‌లో జంగిల్ రాజ్ ఖేల్ ఖతం

## భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక

## టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ

## ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

జయ జయహే

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డమ్ డమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# పట్టణాలు, నగరాల నవీకరణపై ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలి

(సి.హెచ్.ప్రతాప్)

**భారతదేశంలో వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాలు, నగరాల రూపురేఖలను మార్చాల్సిన అవసరం ఆసన్నమైంది. గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి వెతుక్కుంటూ ప్రజలు పట్టణాలకు తరలిరావడం వల్ల మౌలిక సదుపాయాలపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో పట్టణాల నవీకరణ కేవలం అందం కోసం కాకుండా, భవిష్యత్తు అవసరాలను తీర్చే ఒక ప్రత్యేక ప్రణాళికగా ఉండాలి. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ ద్వారానే పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడం సాధ్యమవుతుంది.**



నగరాల నవీకరణలో ప్రధానంగా గృహ నిర్మాణం, రవాణా వ్యవస్థ, మురుగునీటి పారుదలపై దృష్టి సారించాలి. ప్రస్తుతం చాలా నగరాల్లో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల వర్షాకాలంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. దీనిని అధిగమించడానికి శాస్త్రీయమైన డ్రైనేజీ వ్యవస్థను రూపొందించాలి. తాగునీటి సరఫరాలో ఆధునిక సాంకేతికతను జోడించి, వృథాను అరికట్టాలి. పట్టణాల విస్తరణ జరుగుతున్నప్పుడు చుట్టుపక్కల ఉన్న చెరువులను, కుంటలను కాపాడుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలి. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేలా నగర ప్రణాళికలో హరిత ప్రాంతాలకు పెద్దపీట వేయాలి. ప్రతి వెయ్యి మంది జనాభాకు ఇంత శాతం పార్కులు ఉండాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలి.

రవాణా సౌకర్యాల విషయంలో నగరాల లోపల మెట్రో రైలు లేదా ఎలక్ట్రిక్ బస్సుల వాడకాన్ని ప్రోత్సహించాలి. వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చు. రోడ్ల విస్తరణతో పాటు పాదచారుల కోసం ప్రత్యేక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడం నవీకరణలో భాగం కావాలి. డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా స్మార్ట్ నగరాల భావనను క్షేత్రస్థాయిలోకి తీసుకురావాలి. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందేలా ఆన్‌లైన్ వ్యవస్థలను పటిష్టం చేయాలి.



ఆర్థిక వనరుల సమీకరణ కూడా నవీకరణ ప్రణాళికలో కీలకమైన అంశం. పట్టణ స్థానిక సంస్థలు కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, స్వయం సమృద్ధి సాధించే మార్గాలను వెతకాలి. ఆస్తి పన్ను వసూళ్లలో పారదర్శకత, వాణిజ్య సముదాయాల ద్వారా ఆదాయం పెంచుకోవడం వంటివి చేపట్టాలి. మురికివాడల నిర్మూలన కాకుండా, అక్కడ నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాల మధ్య స్పష్టమైన విభజన ఉండాలి. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది.

నగరాల నవీకరణ అనేది నిరంతర ప్రక్రియ. జనాభా పెరుగుదల, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు ప్రణాళికలను సవరించుకోవాలి. స్థానిక ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రణాళికా విజయవంతం కాదు. ప్రజల అవసరాలు, వారి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే సమర్థవంతమైన యంత్రాంగం ఉండాలి. భవిష్యత్తు తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన నగరాలను అందించాలంటే ప్రభుత్వాలు తక్షణమే సమగ్రమైన నవీకరణ ప్రణాళికను అమలు చేయాలి. అప్పుడే పట్టణాలు ఆర్థిక వృద్ధికి చోదక శక్తులుగా మారుతాయి.

# గట్లకు నిప్పు... తోటలకు కష్టం: రైతులు అప్రమత్తం కావాలి

## వేసవిలో అగ్ని ముప్పు: ముందస్తు జాగ్రత్తలే తోటల రక్షణ



వేసవికాలం ప్రారంభమయ్యే సరికి గ్రామీణ ప్రాంతాల్లో గట్లకు నిప్పు పెట్టడం సాధారణంగా కనిపించే విషయం. అయితే ఈ నిప్పు చాలా సార్లు అదుపు తప్పి పండ్ల తోటలకు వ్యాపించి, మొక్కలు కాలిపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతోంది. కాబట్టి తోటలు సాగు చేస్తున్న రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం

### ముందస్తు జాగ్రత్తలు కీలకం

తోట చుట్టూ ఉన్న గట్లను శుభ్రపరచి, ఎండిన ఆకులు, కొమ్మలు, మొక్కల వ్యర్థాలను తొలగించాలి. తోట చుట్టూ కనీసం 5--10 అడుగుల మేర ఖాళీ నేల (ఫైర్ లైన్) ఉంచడం వల్ల అగ్ని వ్యాప్తి తగ్గుతుంది. సమీపంలో నీటి వనరులు సిద్ధంగా ఉంచడం కూడా అవసరం.

### అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు:

మొక్క పరిస్థితి పరిశీలన

మొక్క ప్రధాన కాండాన్ని కొద్దిగా గోకినప్పుడు లోపల ఆకుపచ్చగా ఉంటే మొక్క కోలుకునే అవకాశం ఉంది.

### కాలిన కొమ్మల తొలగింపు

కొమ్మలు విరిచినప్పుడు శబ్దం వస్తే అవి పూర్తిగా ఎండిపోయినవి. వాటిని తొలగించాలి.

### కాయల తొలగింపు

మొక్కపై ఉన్న కాయలను తొలగించడం ద్వారా మొక్కపై ఒత్తిడి తగ్గుతుంది.

### నేల సంరక్షణ

మొక్క పాదంలో కాలిన మట్టిని తొలగించి, కొత్త మట్టిని వేసి తగినంత నీరు అందించాలి.

### నీటి పిచికారీ

డీహైడ్రేషన్ నివారణకు మొక్కలపై నీటి పిచికారీ చేయాలి.

### రోగ నివారణ చర్యలు

మొక్క కాండానికి బోర్డో మిశ్రమం పూయడం ద్వారా ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

### పోషకాల అందింపు

మొక్కలకు శక్తి కోసం అమినో ఆమ్లాలు, హ్యూమిక్ ఆమ్లం, కార్బోహైడ్రేట్స్, సీవీడ్ ద్రావణాలు ఇవ్వాలి.





### కొత్త చిగుళ్ల అభివృద్ధి

కొత్త పెరుగుదల సమయంలో అమినో ఆమ్లాలు, హార్టికల్చర్ ఆయిల్ కలిపి పిచికారీ చేయాలి.

### నిపుణుల సూచన

వేసవికాలం రాకముందే తోటల శుభ్రత పాటించడం ద్వారా అగ్ని ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. అలాగే రైతులు పరస్పరం అప్రమత్తంగా ఉండి, అగ్ని ప్రమాదాలను నియంత్రించడంలో సహకరించాలి

డా. ఆర్.ఎస్.ఎస్
స్వతంత్ర శాస్త్రవేత్త చైర్మన్,
డా. ఆర్.ఎస్.ఎస్
రీసెర్చ్ ఫౌండేషన్



# బంధం ముసుగు వెనుక!

తోబుట్టువులనే నమ్మి తోడు కోరితే
మమతల ముసుగులో మాయే కనిపించెదే ఇదేనా బంధం?

చేయి పట్టినట్టు నడిపి మధ్యలో వదిలేసి
చీకటిలో ఒంటరిగా మార్గం మిగిలించెదే ఇదేనా బంధం?

ఇల్లనక పొల్లనక రాత్రింబగళ్లు శ్రమిస్తే
హృదయ ఘోష వినక నవ్వే వినిపించెదే ఇదేనా బంధం?

నీ శ్రమకు శిరోమాలలు కట్టినవారే
ఫలితం రాగానే దూరం నిలిచెదే ఇదేనా బంధం?

"మేము, మాకు" అన్న మాటల ముసుగులో
మనసుని ముక్కలు చేసే స్వరం వినిపించెదే ఇదేనా బంధం?

అపదలో ఆప్యాయతలు ఆవిరైపోయి
అవసరాల బరువే మనసుని నొక్కెదే ఇదేనా బంధం?

రక్తపు రేఖల విలువ అడిగిన వేళ
అవమానమే సమాధానంగా నిలిచెదే ఇదేనా బంధం?

విరిగిన నమ్మకం కన్నీటి బిందువై
జీవిత పాఠంగా మిగిలి చెప్పెదే ఇదేనా బంధం?

తోడు లేని దారిలో తలవంచని నడకే
మన బలం మనలోనే ఉందని చాటి చెప్పెదే ఇదేనా బంధం?

కొణపల గుండె చిట్లిన ప్రతి జ్ఞాపకంలో
నా వాళ్లు చేసిన గాయమే మిగిలి నిలిచెదే ఇదేనా బంధం?

డాక్టర్ విశ్వేశ్వరరావు కొణపల
రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్
ఫోన్;9640687608



# కార్యకర్తల కోసమే కార్యాలయం సద్వినియోగపరుచుకోండి





**చోడవరం ఏప్రిల్ 24 జయజయహే**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నిర్మించిన ఈ కార్యాలయాన్ని కార్యకర్తలు అందరూ సద్వినియోగపరచుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చోడవరంలో మాజీ మంత్రి చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ నిర్మించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి అభినందనలు తెలిపారు. సందర్భంగా అమర్నాథ్కు ఆశీస్సులు అందజేస్తూ వచ్చే ఎన్నికల్లో చోడవరంలో పార్టీ జెండా ఎగరవేయాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ ఈ కార్యాలయం కార్యకర్తల కోసం నిర్మించామని ఒక చోడవరం కార్యకర్తలు కాకుండా జిల్లాలో ప్రతి కార్యకర్త ఈ కార్యాలయాన్ని సద్వినియోగించుకోవాలని సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చు అని చెప్పారు. అలాగే అవసరమైన వారు ఇక్కడ విశ్రాంతి కూడా తీసుకోవచ్చని చెప్పారు రానున్న ఎన్నికల్లో పార్టీ గెలిపిద్దాం ప్రతి కార్యకర్త దీక్షతో పనిచేయాలని సూచించారు. అలాగే కార్యకర్తలకు అందుబాటులో అండగా ఉండేందుకు కూడా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని చెప్పారు. 2029 లో జగన్ ముఖ్యమంత్రి కావడమే ఆశయమన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఎమ్మెల్సీ గొల్ల బాబురావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ త్వరలో అధికారులకు వచ్చేందుకు కృషి చేయాలి అన్నారు. అరకు ఎంపీ ధనుంజయరాని మాట్లాడుతూ మాజీ మంత్రి అమర్నాథ్ కార్యాలయం నిర్మించి కార్యకర్తలకు ఒక భరోసా ఇచ్చారని కొనియాడారు. మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంతం పై మంచి అవగాహన ఉన్న వ్యక్తిగా స్వర్గీయ గుడివాడ గుర్నాథరావు తనయునుగా అమరనాథ్ రానున్న ఎన్నికల్లో చోడవరంలో భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆసభ వ్యక్తం చేశారు. గుడివాడ కుటుంబంతో ఈ ప్రాంతీయులకు ఎంతో సానిహిత్య సంబంధాలు ఉన్నాయన్నారు. ఈ కార్యాలయం నిర్మాణంతో అమర్నాథ్ పై అపోహతో ఉన్నవారికి సమాధానం చెప్పినట్టు అయిందన్నారు. ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కే కన్నబాబు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో చోడవరం ముఖ్యమైన ప్రాంతమని ఈ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని చెప్పారు. అలాగే ఉమ్మడి విశాఖ జిల్లాలో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని చెబుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదీప్ రాజు, కేకే రాజు ,ఎం బాలరాజు, ఉత్తరాంధ్ర మహిళ విభాగం ఇన్చార్జి అనురాధ, ఎంపీపీ గాడి కాసులమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, జపాలూరు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ ప్రమాదంలో గాయపడ్డ యువకులు

## స్పందించిన గంటా



**ఆనందపురం, ఏప్రిల్ 24: (జయ జయహే)**

నీళ్ల కుండీల జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఆనందపురం మండలం రేగానిగూడెంలో కార్యక్రమానికి హాజరై వస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెంటనే స్పందించి, క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చేశారు. పద్మనాభం మండలం కృష్ణాపురానికి చెందిన జగదీష్, రమేష్ ప్రయాణిస్తున్న రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ ను లారీ ఢీ కొనడంతో ఇరువురి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులకు మెరుగైన వైద్య సేవలందించాలని అధికారులను గంటా ఆదేశించారు.



# ట్రాఫిక్ కష్టాలకు తెర

## ఆర్వోబీ పనులపై మంత్రి కందుల దుర్గేష్ స్పెషల్ ఫోకస్

## యుద్ధ ప్రాతిపదికన ఆర్వోబీ పనులు పూర్తి చేయాలి

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

నిడదవోలు పట్టణ ప్రజల దశాబ్దాల కల అయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నిడదవోలులోని తన కార్యాలయంలో ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి, ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. పనుల్లో జాప్యం లేకుండా ముందుకు సాగాలని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ఆర్వోబీ నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను తొలగించేందుకు ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి శాఖలు పరస్పర సహకారంతో సమన్వయంగా పనిచేయాలని మంత్రి దుర్గేష్ సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి అంతరాయాలు వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఆలస్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. నిడదవోలులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్న మంత్రి, ఈ ప్రాజెక్టు గడువులోగా పూర్తయితేనే ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, వంతెనను సమయానికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



# పూతికపూటులో సేవా సంస్థ మంచినీళ్లు శుద్ధి చేసే పరికరం చర్యలు!

**అనంతగిరి, జయ జయహే :**


అనంతగిరి మండలం, పూతికపూటు గ్రామానిలో ప్రవీణ్ సాల్మన్ సేవా సంస్థ ద్వారా, మంచినీళ్లు శుద్ధి చేసే (వాటర్ ఫిల్టర్) నిర్మించడం జరిగింది. దీనివలన ఊట నుంచి వచ్చే నీళ్లు శుద్ధి చేసి స్వచ్ఛమైన మంచినీరుగా బయటకు వస్తుంది. గ్రామంలో పూర్వకాలం నుంచి వర్షం వస్తే బురద నీళ్లు తాగి రోగులు బారిన పడుతున్నారని, ప్రవీణ్ సాల్మన్ గమనించి ఇకపై ఆ గిరిజనులకు ఎలాంటి జబ్బులు బారిన పడకుండా ఉండాలని, ఆ యంత్రాన్ని కొని తన వంతుగా సహాయాన్ని అందించారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



**ధవళేశ్వరం, (జయ జయహే )**

ధవళేశ్వరం గ్రామంలో స్థానిక శ్రీ జక్కంపూడి సీతారత్నం కళ్యాణమండపం లో అన్ని వ్యాధులకు సంబంధించి ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 4గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు కేశవభట్ల ట్రస్ట్ అధినేత శ్రీనివాసరావు తెలిపారు.రాజానగరంజి ఎస్ ఎల్ హాస్పటల్ మరియు వేమగిరి పరమహంస యోగానంద కంటి హాస్పటల్ సహకారం తో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సి జి, 2డి ఎకో, గైనకాలజీ , దంతవైద్యం, చర్మ వ్యాధులు, ఊపిరితిత్తులు ,కేన్సర్ పెడియాట్రిక్, గుండె,ఎముకలు,చెవి, గొంతు,ముక్కు తదితర వ్యాధులకు సంబంధించిన అన్నిరకముల టెస్ట్ లు ఉచితం గా చేస్తారని చెప్పారు. కంటికి సంబంధించి అన్నిరకముల టెస్టులు ఈ శిబిరం లో చేస్తారని.కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితం గా చేస్తారని మరియు కళ్లద్దాలు కూడా ఉచితం గా మే రెండవ తారీఖున ఇస్తారని తెలిపారు.నిపుణులైన వైద్యులు పర్యవేక్షణ లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ధవళేశ్వరం,వేమగిరి పరిసరప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.



# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం

**అరకులోయ: జయ జయహే.**

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం పుస్తక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. కళాశాల గ్రంథాలయ అభివృద్ధి అనంతరం విద్యార్థుల్లో చదవడం పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. కళాశాల లైబ్రేరియన్ మాదల మోహన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తక ప్రదర్శనకు ప్రిన్సిపాల్ పట్టాసి చలాపతిరావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలు తెలుగు అకాడమీ పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రంథాలు ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు ఆసక్తిగా పుస్తకాలను పరిశీలించి, తమకు అవసరమైన గ్రంథాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చలాపతిరావు మాట్లాడుతూ, మన కళాశాల నూతన గ్రంథాలయం విద్యార్థుల జ్ఞానవృద్ధికి మూలాధారం అని పోటీపరీక్షకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులు కళాశాల విద్యార్థులు అందరు కళాశాల లైబ్రరీ ని వినియోగించు కోవాలని కోరారు. ఎంతో విలువైన పుస్తకాలతో పాటు దినపత్రికలు వారపత్రికలు మాస పత్రికలు పాఠ్యాంశ పుస్తకలు అన్ని అందుబాటులో ఉన్నాయని అన్నారు. విద్యార్థులు చదువు కొనేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించటం జరిగింది ,గ్రంథాలయాన్ని దేవాలయంగా భావించి అందులో ఉన్న పుస్తకాలను క్రమంగా చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, విద్యార్థులు రోజువారీగా చదవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. లైబ్రేరియన్ మాదల మోహన్ కుమార్ మాట్లాడుతూ. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో చదవడం పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె శశి కుమార్. సుభాన్,ప్రసాద్ ,అఖిల్,శోభన్ ,సరస్వతి రోజారాణి,విద్యారాణి,శ్రావణి,ప్రణీత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు.




# టెక్కలి జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

**టెక్కలి ఏప్రిల్ 24 జయ జయహే**

టెక్కలి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి గోవిందమ్మ సారథ్యంలో జరిగిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది, 67 మంది నిరుద్యోగులు హాజరు కాగా వివిధ కంపెనీల ఎంపికలో 32 మంది ఉద్యోగ అవకాశాలు కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి గోవిందమ్మ తెలిపారు, ఇందులో ప్లేస్మెంట్ పార్క్, బీమా ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ చిట్స్ ఫైనాన్స్ ప్రతినిధులు ఇంటర్వ్యూస్ నిర్వహించారు ఈ జాబ్ మేళాలో కోఆర్డినేటర్ లూక్ పాల్, డాక్టర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినుల ఉజ్వల భవితకు స్వీయ రక్షణ అవసరం

## టెక్కలి పోలీస్ శక్తి టీమ్ విస్తృత అవగాహనలు

**టెక్కలి ఏప్రిల్ 24 జయ జయహే**

జీవన యానంలో ప్రమాదాలు చెప్పి రావు, మనమే వ్యక్తిగతంగా స్వీయ రక్షణ కోసం సిద్ధమై అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజా సంరక్షణ కోసం పోలీస్ శాఖ శక్తి టీం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని శక్తి టీం ప్రతినిధి ఎం గిరిధర్ తెలిపారు. జలమూరు మండలం చల్లవానిపేట వంశధార డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు శక్తి అవగాహన సదస్సును నిర్వహించారు, బాల బాలికల స్వీయ రక్షణ అత్యవసర సమయాల్లో తమకు తాము ఎలా రక్షించుకోవాలి అనే విధానాలు, హెల్ప్ లైన్ల నెంబర్లు కోసం తెలియజేశారు, ఇబ్బందికర పరిస్థితుల్లో తమను రక్షించుకోవడం చాలా అవసరమని నిండు జీవితాలకు అవసరమైన ఆలోచన చేయాలని టీం ప్రతినిధులు తెలిపారు, హెల్ప్ లైన్ నెంబర్లు 1033,181,122,1098,1972,1930, గూర్చి తెలిపారు, ఈ కార్యక్రమంలో శక్తి టీం ప్రతినిధులు ఎం గిరిధర్, డి శ్రీనివాసరావు, కే చామంతి, ప్రిన్సిపాల్ వి శాంతారావు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు. అంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు.

# అడవి మనకు తల్లి లాంటిది మనమే కాపాడుకుందాం





**అన్ని చెట్లను, జీవులనూ మనమే కాపాడుకుందాం**

**అడవులు పరిరక్షణ, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తాను**

**మీ భూముల్లో మీరే పంటలు పండించుకోవాలి.**

**పి. మల్లిఖార్జునరావు, ఎపి**

**విశాఖపట్నం (జయ జయహే)**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అడవి మనకు తల్లి లాంటిది మనమే కాపాడుకుందాం అని ఎపి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. మల్లిఖార్జునరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీ నూతిబంద గ్రామం లో సిఫా ట్రస్ట్ ప్రజలతో నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన అడవిలో ఉన్న అన్ని చెట్లను, జీవులనూ మనమే కాపాడుకుందాం అన్నారు. అడవి నుంచి లభించే ఫలాలు కలకాలం లభించెందుకు చెట్లను, అక్కడ ఉ ఒడే మన జల వనరులను మనమే కాపాడుకోవాలి అని అన్నారు. మీ భూముల్లో మీరే పంటలు పండించుకోవాలని కోరారు. తాను భవిష్యత్తు అంతా అడవుల పరిరక్షణ, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. ఆదివాసీ ప్రభావిత ప్రాంతాలను పరిరక్షణకు కృషి చేయాలి అని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రా విశ్వవిద్యాలయం సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ సిఫా ట్రస్ట్ నిర్వహిస్తున్న సెవా కార్యక్రమాలు ఆయన వివరించారు. నూతిబంద గ్రామం లో నిర్మించిన చెక్ చెక్ డ్యాం 147 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉ పకరిస్తుంది అని వివరించారు. చింతపల్లి డిఎఫ్ఒ వైవి నరసింహారావు మాట్లాడుతూ అడవి తరతరాలకూ జీవనాధారంగా ఉంటుంది అని వివరించారు. ప్రజలకు అవసరమైన తాగునీటి వసతి విషయంలో పరిశీలించి సమస్య పరిష్కారిస్తాం అన్నారు. సిఫాట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ ఈ గ్రామం ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎఫ్ఆర్ఒ బి అప్పారావు, డౌనూరు ఎస్ఒ జి అనీల్ కుమార్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సిఫాట్రస్ట్ సిబ్బంది, గ్రామస్తులు మాట్లాడారు.

# గ్రామీణ నాయకత్వంలో మహిళ పాత్ర పెరిగింది

**జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో జడ్పీ చైర్ పర్సన్ జె. సుభద్ర**

**ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత**

**విశాఖపట్నం, ఏప్రిల్ 24, జయ జయహే**



జాతీయ 33వ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పరిషత్‌లో అట్టహాసంగా వేడుకలను నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ జె. సుభద్ర, సీఈవో నారాయణమూర్తి, డీపీవో శ్రీనివాసరావు, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన 50 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ, 1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు బలమైన చట్టబద్ధత లభించి, 1993 నుంచి గ్రామీణ స్వపరిపాలన బలోపేతం అవుతోందన్నారు. గ్రామాలే దేశ అభివృద్ధికి పునాది అని, మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా గ్రామీణ నాయకత్వంలో మహిళల పాత్ర మరింత పెరిగిందని పేర్కొన్నారు. కీలక నిర్ణయాల్లో వారి పాత్ర మరింత పెరగాల్సి ఉందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో సేవలు వేగవంతమై ప్రజలకు చేరువయ్యాయని ఉద్ఘాటించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థకు మూలమూలలా ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి మాట్లాడుతూ, పంచాయతీలకు 29 అంశాలపై అధికారాలు కల్పిస్తూ వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా, 16వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు మరింత విస్తృతంగా నిధులు కేటాయింపు జరుగుతోందని గుర్తు చేశారు. 'స్వర్ణ పంచాయత' పోర్టల్ ద్వారా పన్నుల వసూళ్లను ఆన్లైన్‌లోకి తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. డీపీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలలో ఒకటిగా నిలిచిందని అన్నారు. వికసిత భారత లక్ష్య సాధనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఏప్రిల్ 24 దేశ చరిత్రలో పంచాయతీరాజ్ వ్యవస్థకు చట్టబద్ధత లభించిన ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో అధికార వికేంద్రీకరణ, పారదర్శకత, అభివృద్ధి లక్ష్యాలతో పంచాయతీరాజ్ వ్యవస్థ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత కష్టం... అవకాశం కలిసినప్పుడే విజయం సాధ్యం

**జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ ఉపాధి: ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 24, జయ జయహే**




నిరుద్యోగ యువత కష్టం.. దానికి తగ్గ అవకాశాలు కలిసి వచ్చినప్పుడే విజయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. శుక్రవారం గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమవడం అభినందనీయమన్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉ ద్ఘాటించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి కనీసం నాలుగు జాబ్ మేళాలు నిర్వహించి, ఒక్కో మేళాలో సుమారు 1500 మంది యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ప్రత్యేక చర్యలు తీసుఉంటున్నారని, యువతను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. యువత జీవితంలో విజయాన్ని సాధించాలంటే కష్టం మాత్రమే కాకుండా, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ అన్నారు. కష్టం.. అవకాశం కలిసినప్పుడే ఫలితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. గత సంవత్సరం ఇదే వేదికపై నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా సుమారు 70 మంది విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయడం గర్వకారణమన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కష్టపడి ప్రయత్నిస్తే ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు లభిస్తాయని గణబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఛాముండేశ్వరరావు, జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి అరుణ, ఇతర అధికారులు, కంపెనీల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పారెస్ట్ అధికారి పాపారావు బిట్ అధికారి స్వామి నాయుడు పై చర్యలు తీసుకోవాలి

**అనంతగిరి సిపిఎం జడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్**

**అనంతగిరి: జయ జయహే.**

అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయతీ సింగవరం రెవెన్యూ ఎక్స్ సర్వీస్ మెన్లకు కేటాయించిన సర్వే నెంబర్ లో 30 ఎకరాల్లో రైతులు సాగులో ఉన్న భూములు 20 ఎకరాలు సుమారు 50 ఎకరాలు అడవి చెట్లులు ధ్వసం ఫారెస్ట్ అధికారుల ఆదేశాలతో టింబర్ యజమానులు 3 రోజుల నుండి తరలిస్తున్నారు రెవిన్యూ భూముల్లో ఫారెస్ట్ అధికారుల అండదండలతో తరలిస్తున్నటువంటి దృశ్యం సంబంధిత గ్రామాల గిరిజనులు ఇంటి అవసర నిమిత్తం ఇల్లులు కట్టుట నిమిత్తం ఒక చెట్టు నరికితే కేసులు పెట్టి నరికిన మొక్కలను సీజ్ చేసి కేసులు బనాయిస్తున్నారు. గిరిజన రైతులు సాగులో ఉన్న భూముల్లో ఏపుగా పెరిగిన చెట్లను అడవులను మూడు రోజులపాటు మిషన్లు పెట్టి చెట్లు కోసి పడేసి లారీలు వ్యాన్లు ట్రాక్టర్లతో యదేచ్ఛగా యదవ తరలిస్తున్నారు. సంబంధిత ఫారెస్ట్ అధికారి పాపారావు బీట్ అధికారి స్వామి నాయుడు ఆదేశాలు ఇచ్చిన వీరిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది .ఈ విషయంపై అనంతగిరి తాసిల్దార్ ఎం వీరభద్ర ఆచరి కి ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతగిరి ఫారెస్ట్ రేంజ్ అధికారి సుధీర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఫారెస్ట్ అధికారులు సీజ్ చేయకుండా స్మగ్లర్లను కొమ్ముకాస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఎంపీటీసీ తప్పి నాయుడు జడ్పిటిసి గంగరాజు అధికారులు దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకొని డిమాండ్ చేయడం జరిగింది.

# జగన్ వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధికి ముప్పు

**సానా సతీష్ బాబు**

**అమరావతి, ఏప్రిల్ 24, (జయ జయహే :)**



రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముప్పుగా మారుతున్నాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు.గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఎన్ని అడ్డంకులు వచ్చినా రాష్ట్ర పురోగతిని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు.దళితులపై జరుగుతున్న హింసకు బాధ్యులైన వారిని రక్షించే విధంగా వైఎస్ఆర్సీపి వ్యవహరిస్తుందన్నారు.వైఎస్ఆర్సీపి కుల వివాదాలను రెచ్చగొట్టడం, హత్య రాజకీయాలను ప్రోత్సహించడం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలకు పాల్పడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేయడం ద్వారా తమ అభిప్రాయాన్ని ప్రజలు వెల్లడించారన్నారు.ఇటీవల వీళ్ళ కరపత్రిక ప్రచురించిన కథనాల ద్వారా కాపు, కమ్మ వంటి కులాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు.గోదావరి జిల్లాలు ఎప్పటినుంచో శాంతియుతంగా ఉన్నాయని, అక్కడ కుల వివాదాలను సృష్టించే ప్రయత్నాలను ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు.హత్య రాజకీయాలు వైఎస్ఆర్సీపి నాయకత్వానికి సహజంగా మారాయని విమర్శిస్తూ, ఇటీవల జరిగిన ఘటనలు కూడా అదే విషయాన్ని నిరూపిస్తున్నాయని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణం, కొత్త పరిశ్రమల ఏర్పాటు వంటి కీలక కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. భవిష్యత్తులో ప్రజలు మరింత కఠినమైన తీర్పు ఇస్తారని, వైసీపీకి వచ్చిన 11 సీట్లను ఒక సీటుకు పరిమితం చేసేలా నిర్ణయం తీసుకుంటారని సానా సతీష్ బాబు హెచ్చరించారు..

# మోడీని ఆహ్వానించేందుకు బిజెపి ఆఫీస్‌కు వెళ్లా

**మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి**

**జయ జయహే**

గత కొంతకాలంగా మాజీ మంత్రి మల్లారెడ్డి బీజేపీలో చేరతారంటూ వస్తున్న వార్తలకు కోడలు ప్రీతి రెడ్డి చెక్ పెట్టారు. శుక్రవారం ఉదయం ప్రీతి రెడ్డి బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం ప్రీతి మాట్లాడుతూ.. తాను కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో టచ్‌లో ఉన్నది వాస్తవమే అని అన్నారు. అయితే బీజేపీలో చేరతానంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సామూహిక వందేమాతర గీతాలాపన కోసం మోదీని కలిసి ఆహ్వానించినట్లు చెప్పారు. మోదీ వస్తే పెద్ద ఈవెంట్ అవుతుందన్నారు. అందులో భాగంగానే శుక్రవారం బీజేపీ కార్యాలయంలో చంద్ర శేఖర్ తివారీని కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. 'మా మామ మల్లారెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉంటారు' అంటూ ప్రీతి రెడ్డి తేల్చిచెప్పారు. ఇటీవల కుటుంబసభ్యులతో సహా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మల్లారెడ్డి బీజేపీలో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా బీజేపీ కార్యాలయానికి ప్రీతి రెడ్డి రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ప్రధానిని ఎందుకు కలిశారో చెప్పి.. ఈ ప్రచారానికి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

# మహాత్మా గాంధీ, అబ్దుల్ కలాం విగ్రహాల ఆవిష్కరణ







## ముఖ్య అతిథిగా దాడి రత్నాకర్

**అనకాపల్లి (జయ జయహే)**

అనకాపల్లి మండలం, కొత్తూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం సేవా సంఘుశీ వ్యవస్థాపకులు ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే. అబ్దుల్ కలాం విగ్రహాలను తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో సమరయోధులు, దేశానికి గొప్ప సేవలు అందించిన వ్యక్తుల గ్రహాలను ఉంచడం ద్వారా పాఠశాలలో చదివే విద్యార్థులు గొప్ప వ్యక్తుల జీవితాల నుండి స్ఫూర్తిని పొంది వారిలా గొప్ప వ్యక్తులుగా మారతారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత విలువలతో విద్యను అభ్యసిస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్తుకు పాటలు వేసుకోవాలని అన్నారు. రానున్న కాలంలో నూతన సాంకేతికత మానవ జీవితంలో గణనీయమైన మార్పులను తీసుకువస్తుందని దానికి తగినట్టు భవిష్యత్తును రచించుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉత్తమ నడవడికతో పెద్దలను గౌరవించడం, గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల ప్రతి స్కూల్ లో విగ్రహాలను ఏర్పాటు అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ నీ దాడి రత్నాకర్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం విగ్రహ దాత అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్,ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత ఎస్ అన్నమ్మ, జి కనకరత్నం, గాంధీ విగ్రహ దాత నరిశే చిరంజీవి,( క్రీడియా లోన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ) మాజీ డీవీఎంసీ మెంబర్ రేబాక మధుబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా లక్ష్మణరావు, ట్రెజరర్ పెంటకోట సాగర్ ,ప్రధాన ఉపాధ్యాయులు కాసా వెంకట శ్రీనివాసరావు, నటభూషణ్ శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ ముగడ అప్పారావు, శిల్పి ఆళ్ళ సాయికుమార్ బోడ్డపాటి చిన్న రాజా,దొడ్డి రమణ, ఉపాధ్యాయులు నరసింహారావు, కాశీ విశ్వనాథ్, జ్ఞానేశ్వరి, నాయుడు, విజయలక్ష్మి, వరలక్ష్మి, పద్మావతి, రామలక్ష్మి, కోటిపల్లి శ్రీను, చక్రవర్తి, ఇబ్రహీం, పెంటకోట సాగర్, దేవాదుల శివాజీ,స్థానిక పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దుకాణాలు సద్వినియోగపరచుకోండి

**మాడుగుల ఏప్రిల్ 24 జయ జయహే**

ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ లబ్ధిదారులు కేటాయించిన దుకాణాలను సద్వినియోగపరచుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మాడుగుల దేవి ఆడిటోరియం వద్ద ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల సముదాయాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం సత్య ప్రభుత్వ కలిసి ప్రారంభించారు. గతంలో నిర్మించిన ఈ భవనాలు కాస్త శిథిలావస్థకు చేరుకోవడంతో లబ్ధిదారుల కోరిక మేరకు మరల ఐదు లక్షల రూపాయలతో వాటిని మరమ్మతు చేసి సుందరంగా తీర్చిదిద్దరు. మొత్తం ఏడు దుకాణాల సముదాయాన్ని ప్రారంభించారు. వీటిలో వ్యాపారాలు ప్రారంభించి స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు డి నాగభూషణం, కే మరిడయ్య, ఈ సుజాత, ఎస్ గణేష్ తో పాటు ఎంపీపీ టీవీ రాజారాశీ , ఎండిఓ కె అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ సన్యాసిరావు, పి లక్ష్మీనారాయణ, పుప్పాల రమేష్, మరువాడ ఈశ్వరరావు, కే నానాజీ,ఎం ఏం దాసు బిజెపి నాయకుడు కే వెంకటేశ్వరరావు, ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ డీ,డైరెక్టర్ లు శ్రీ మొదకొండమ్మ వారిని,దుర్గా దేవి నీ దర్శించుకున్నారు.వారిని ఘనంగా సత్కరించారు.




## రహదారులపై మంచినీరు,మజ్జిగ పంపిణీ

**మాజీ ఎంపీపీ గల్లా బాబురావు**

**పెదకూరపాడు,ఏప్రిల్ 24 (జయ జయహే )**


వేసవికాలంలో రహదారులపై ప్రయాణించే ప్రజలకు ఉపశమనం కలిగించేందుకే మంచినీరు,మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పెదకూరపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గల్లా బాబురావు అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన చిన్నారి అమర్లపూడి రుతిక పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో శుక్రవారం ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ జన చైతన్య సమితి మూడు దశాబ్దాలకు పైగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా ముందుకు పోతున్నారన్నారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ పెదకూరపాడు నుండి నిత్యం సత్తెనపల్లి, అమరావతికి అత్యధిక సంఖ్యలో వాహనదారులు, ప్రయాణికులు వలస కూలీలు నిత్యం వేల సంఖ్యలో సంచరిస్తుంటారని అలాంటివారికి ఈవేసవిలో తాగునీటితోపాటు మజ్జిగ వేసవి ఉపశమనం కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మినరల్ వాటర్ దాత కొర్రపాటి వెంకటేశ్వర్లు,జన చైతన్య సమితి ప్రతినిధులు షేక్ సుభాని,గుడిపూడి బ్రహ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 2000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.

## తెదేపా అధికారప్రతినిధి శేషుని సత్కరించిన ఎంపి పుట్టా

**జంగారెడ్డిగూడెం, జయజయహే**



ప్రతిభా వంతులను ప్రోత్సహించడం లో తెలుగు దేశం పార్టీ ముందు వరుస లో ఉంటుందని ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా రెండో సారి నియమితుడైన బిసి నేత డా. దాసరి శ్యామ్ చంద్రశేషు ను శుక్రవారం ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ ఏలూరు లోని వారి కార్యాలయం సత్కరించారు.ఎంపీ ని మర్యాద పూర్వకంగా శేషు కలవగా నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా దుస్సాలువ తో సన్మానించారు.ఈ సందర్భంగా పుట్టా ఎంపీ శేషు సామర్థ్యం పార్టీ కి అందించిన సేవలు గుర్తించి మరో అవకాశం పార్టీ కల్పించిందని ప్రసంశించారు.కాగా తెదేపా నాయకులు కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ అభినందన సత్కార కార్యక్రమం ద్వారా పార్టీ లో నాయకులు ప్రజా ప్రతి నిధులమధ్య గల సాన్ని హిత్యాన్ని వారి కి ఒకరి పట్ల మరొకరికి గల అనుబంధం ముఖ్యం గా బిసి వర్గాల ఐక్యత తేట తెల్లం అయ్యిందని పలువురు పేర్కొన్నారు. ఇది పార్టీ అంతర్గత క్రమ శిక్షణ కు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. ముఖ్యం శేషు తెలుగుదేశం పార్టీలో అధినేత నుంచి సామాన్య కార్య కర్త వరకూ అందరితో కలుపు గోలుగా ప్రేమాభి మనాలతో కలిసి మెలిసి ఉండటం అధిష్టానం గుర్తించి అయన్ని మరో సారి అదే పదవి లో నియమించినట్లు భావిస్తున్నారు. ముఖ్యం గా పార్టీ లో భావీ నేత లోకేష్ తన టీమ్ ఏర్పాటు లో భాగంగా కూర్పు జరుగుతున్న నేపథ్యంలో శేషు కు ప్రాధాన్యత లభించిందని అభిప్రాయపడు తున్నారు. పార్టీ కోసం కష్ట పడే వారిని గుర్తించడం లో చిన బాబు ఉద్దండుడని పేరు. శేషు రానున్న రోజుల్లో మరిత గా గుర్తింపు పొంది పార్టీ కి సేవలు అందించాలనిఅభిమానులు కోరుకుంటున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసపురం నాయకులు ఎలికే తాతారావు,సాధనాల కరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**మాడుగుల ఏప్రిల్ 24 జయ జయహే**

మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఓ కే అప్పారావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపీపీ రాజారామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. దేశానికి తల మాణికశీగా ఉన్న గ్రామాలకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఊపిరి పోస్తుందన్నారు. ఎండి ఓకే అప్పారావు మాట్లాడుతూ 1992లో 72వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చిందని చెప్పారు అప్పటినుంచి కూడా ఈ వ్యాసు ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మాడుగుల పాల కేంద్రంలో గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా పలువురు గ్రామ సమస్యలను లేవనెత్తారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎండిఓ కే అప్పారావు, గ్రామ కార్యదర్శి ఆర్ నాయుడు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ ఉపసర్పంచ్లు ఎస్ శ్రీనివాసరావు జే వరహాలు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ, జనసేన నాయకుడు రొబ్బా మహేష్ గపలూరు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలిచ్చారు...జీతాలు మరిచారు..!

**- అయోమయంలో 126 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ కుటుంబాలు**

**- జీతాలు ఎప్పుడొస్తాయోనని ఎదురు చూపులు**

**- పట్టించుకోని విశాఖ, అనకాపల్లి డీఎంఅండ్‌హెచఓలు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 24, జయ జయహే**




వైద్య ఆరోగ్య శాఖలో ఒకప్పుడు హెల్త్ అసిస్టెంట్ పోస్టు అంటే రాజా బతుకు. కానీ ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఊడిపోతుందో ఉద్యోగం అన్నట్టుగా వారి పరిస్థితి దిన దిన గండం...నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా ఉంది. 2003లో జీవో 217, 1207 ప్రకారం ఉమ్మడి విశాఖ జిల్లాలో దాదాపు 300 మందిని కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్‌లుగా నియమించారు. అయితే గత ప్రభుత్వం 217 జీవోలో ఉన్న 140 మందిని పర్మినెంట్ చేశారు. మిగతా వారిని అనగా 1207 జీవో లో అపాయింట్మెంట్ అయిన కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లను 2024 డిసెంబర్ 5న ఉద్యోగ విధుల నుంచి ప్రభుత్వం తొలగించింది. ఆ తొలగింపబడిన వారందరూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా వీరికి మరలా ఫ్రెష్ అపాయింట్మెంట్‌లు ఇవ్వాలని గౌరవ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో ఈ ఏడాది ఫిబ్రవరి 3న ఉమ్మడి విశాఖ జిల్లాలో తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. అప్పటికే ఏడాదికి పైగా ఖాళీగా ఉన్న వీరందరికీ జేబులో పైసా లేదు. జీతాలు వచ్చిన వెంటనే బకాయిలు ఇచ్చేస్తామంటూ కాలం గడుపుతున్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం ఏ మాత్రం కనికరించడం లేదు. విధులు అయితే చేయించుకుంటున్నారు గానీ జీతాల ఊసెత్తనివ్వడం లేదు. దీంతో వారు విధులు నిర్వహించి మరీ జీతాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తింది. వీరికి జీతాలు చెల్లించడానికి పెద్ద అడ్డంకులైతే లేవు గానీ ఉన్నతాధికారులు తీరిక చేసుకుని కంప్యూటర్లో ఈ ఉద్యోగుల వివరాలు అప్‌లోడ్ చేయడమే మిగిలి ఉంది. ఈ పని చేయడానికి అధికారులకు ఖాళీ లేక దాదాపు 126 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఆకలితో అలమటిస్తున్నారు. వీరి యొక్క జీతభత్యాలు పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా నిధి పోర్టల్ నందు జీతాలు డ్రా చేయాలనీ ప్రభుత్వం నిబంధన పెట్టింది. అయితే ఉమ్మడి విశాఖ జిల్లాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క డేటా అంతా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ విజయవాడ వారి ద్వారా రాష్ట్ర ఖజానా శాఖ వారితో మాట్లాడి వీరి డేటా అంతా నిధి పోటర్లో ఎంటర్ చేయించాలి. కానీ నేటి వరకు విశాఖపట్నం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి గాని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ ఇద్దరు అధికారులు కూడా మాకు సంబంధం లేదంటే మాకు సంబంధం లేదని వాదించుకోవడం మినహా చేసేదేమీ లేదని అంటున్నారు. కానీ డీఎంఈ, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో మాత్రం వారి వారి కాంట్రాక్టు ఉద్యోగుల డేటాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానా శాఖకు పంపి అప్రూవ్ చేయించుకొని సమయానికి ఆయా విభాగాల ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నారు. కానీ డీఎం అండ్ హెచఓ కంట్రోల్ లో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లకు నేటి వరకు ఎటువంటి జీతాలు అందక వారి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు అడిగినా సరే మాకు సంబంధం లేదని చెప్పడాన్ని వైద్య ఉద్యోగులు తప్పుబడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ తదితర అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్లు కోరుకుంటున్నారు.



## పెదకోటలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**అనంతగిరి: జయ జయహే.**

అనంతగిరి మండలం, పెదకోట పంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి పునాది అయిన పంచాయతీరాజ్ వ్యవస్థను గుర్తు చేసుకుంటూ, వార్డు మెంబర్లు సభ్యులు గ్రామ ప్రజలు కలిసి గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామ శుభ్రత, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక గా చర్చించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసిదిద్దాలన్నారు. అనంతరం టిడిపి మాజీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జే దేముడు మాట్లాడుతూ, గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలు పై గ్రామ అభివృద్ధిలో పంచాయతీ ల పాత్రను వివరించారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. పరిష్కార మార్గాలను సత్యం అన్నారు. పాఠశాల విద్యార్థులకు పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ ప్రధాన కార్యదర్శి కే గణేష్. పంచాయతీ సెక్రెటరీ నాగేంద్ర, సచివాలయం మహిళ పోలీస్ ఇంద్రజ, సచివాలయం సర్వేయర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## చలికాలంలో శరీరం వెచ్చగా ఉండేందుకు డ్రై ఫ్రూట్స్

చలి రోజుల్లో శరీరం వెచ్చగా ఉండేందుకు చాలా మంది డ్రై ఫ్రూట్స్ తింటారు. డ్రై ఫ్రూట్స్ వేడి స్వభావం కలిగి ఉంటాయి, కాబట్టి వాటిని నీటిలో నానబెట్టిన తర్వాత తినడం మంచిది. చాలా మంది ఎండుద్రాక్ష, బాదంపప్పులను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయాన్నే తీసుకుంటారు. బాదం జలుబుకు దివ్యౌషధం. బాదం పప్పు తినడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. ఎండు ద్రాక్ష శరీరానికి వెచ్చదనాన్ని కలిగించడానికి కూడా పని చేస్తుంది. ఎండాకాలంలో నీటిలో నానబెట్టిన బాదం మరియు ఎండుద్రాక్ష తినడం మంచిది, అయితే శీతాకాలంలో కూడా నానబెట్టిన బాదం, ఎండుద్రాక్షలను తినాలా? చలికాలంలో బాదం, ఎండుద్రాక్షలను ఎలా తినాలో, డ్రై ఫ్రూట్స్ తినడానికి సరైన మార్గం ఏంటో తెలుసుకుందాం?

చలికాలమైనా, వేసవికాలమైనా నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఎక్కువ మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు, డైటీషియన్లు చెబుతున్నారు. చలికాలంలో కూడా బాదం, ఎండుద్రాక్షలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే తినవచ్చు. నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష ప్రయోజనాలు అనేక రెట్లు పెరుగుతాయి.

నానబెట్టిన బాదంపప్పు తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బాదంపప్పులో విటమిన్ ఇ, మోనోశాచురేటెడ్ ఫ్యాట్ పుష్కలంగా ఉ ంటాయి. , ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బాదంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది త్వరగా ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. చలికాలంలో బాదం, ఎండుద్రాక్ష తింటే శరీరానికి పుష్కలంగా శక్తిని అందిస్తుంది.

**పరగడుపున బాదం, ఎండుద్రాక్ష తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

నానబెట్టిన బాదం, ఎండుద్రాక్షలను ఉదయాన్నే తింటే శరీరంలోని బలహీనత తొలగిపోతుంది. బాదం, ఎండుద్రాక్ష తినడం వల్ల బలం వస్తుంది. బాదం, ఎండుద్రాక్ష జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో కూడా సహాయపడుతుంది. మలబద్ధకం, అసిడిటీతో బాధపడేవారు రోజూ నానబెట్టిన బాదం, ఎండుద్రాక్షలను తినడం మంచిది. నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష అధిక రక్తపోటు రోగులకు కూడా మేలు చేస్తుంది. ఇది బీపీని నియంత్రించడంలో సహాయపడుతుంది.

**నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష మెదడుకు ఎంత మేలు చేస్తుంది?**

బాదం మెదడుకు చాలా ఉపయోగకరంగా చెప్పుకొవచ్చు. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ బాదంపప్పులో ఉంటాయి, ఇవి జ్ఞాపకశక్తిని పదునుగా చేస్తాయి. రోజూ బాదంపప్పు తినడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నానబెట్టిన బాదంపప్పును తినడం వల్ల మెదడుకు పదును పెట్టడమే కాకుండా జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ వృద్ధాప్యాన్ని తగ్గించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. ఈ డ్రై ఫ్రూట్స్లో ఉండే విటమిన్లు చర్మ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. ఎండుద్రాక్షలో ఉండే యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్యం, చర్మ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. ఐరన్ లోపాన్ని ఎండుద్రాక్ష తినడం ద్వారా భర్తీ చేయవచ్చు.

# బార్లీ గింజలతో జావ

## రోజూ తాగితే ఎన్నో లాభాలు..!



**కేవలం వేసవి సీజన్‌లో మాత్రమే కాదు, బార్లీ జావను ఏ సీజన్‌లో అయినా సరే తాగవచ్చు. బార్లీ జావను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో అనేక పోషకాలు ఉంటాయి. అందువల్ల వీటితో తయారు చేసే జావను రోజూ తాగుతుంటే ఎన్నో లాభాలు కలుగుతాయి.**

కేవలం వేసవి సీజన్‌లో మాత్రమే కాదు, బార్లీ జావను ఏ సీజన్‌లో అయినా సరే తాగవచ్చు. బార్లీ జావను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో అనేక పోషకాలు ఉంటాయి. అందువల్ల వీటితో తయారు చేసే జావను రోజూ తాగుతుంటే ఎన్నో లాభాలు కలుగుతాయి. బార్లీ గింజలతో జావ అయితే తాగుతారు కానీ దీన్ని ఎలా తయారు చేయాలో చాలా మందికి తెలియదు. ఈ క్రమంలోనే ఈ గింజలతో జావను ఎలా తయారు చేయాలో, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. బార్లీ గింజల జావ తయారీకి పావు కప్పు బార్లీ గింజలను తీసుకోవాలి. మజ్జిగను ఒక కప్పు, దానిమ్మ గింజలు-గుప్పెడు, ఉప్పు-తగినంత, నీళ్లు-తగినన్ని తీసుకోవాలి.

**బార్లీ జావను తయారు చేసే విధానం..**

బార్లీ గింజలను కడిగి నీళ్లు పోసి 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టాలి. ఇలా చేయడం వల్ల గింజలు త్వరగా ఉడుకుతాయి. ఈ గింజలను కుక్కర్‌లో వేసి 7 నుంచి 8 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. పూర్తిగా చల్లారిన తరువాత వడబోసి పటికబెల్లం, నిమ్మరసం కలిపి తాగవచ్చు. పలుచని మజ్జిగ కలిపి దానిమ్మ గింజలను వేసి కూడా తీసుకోవచ్చు. మజ్జిగకు బదులుగా పుచ్చకాయ రసం, పైనాపిల్ రసం కలిపి తాగినా చాలా రుచిగా ఉంటుంది.

**కిడ్నీ స్టోన్లకు..**

ఇలా తయారు చేసిన బార్లీ జావను రోజూ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బార్లీ జావలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం తగ్గిపోతాయి. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగుల్లోని చెత్త బయటకు పోతుంది. అలాగే ఈ గింజల్లో ఉండే ఫైబర్ వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది. ఈ జావ మెటబాలిజంను పెంచుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ జావను తాగడం వల్ల శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు కూడా క్లీన్ అవుతాయి. ముఖ్యంగా కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్ర పిండాల ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**కొవ్వు కరుగుతుంది..**

బార్లీ గింజలకు చలువ చేసే గుణం ఉంటుంది కనుక ఈ గింజలతో తయారు చేసిన జావను తాగితే శరీరం చల్లగా మారుతుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది. వేడి శరీరం ఉన్నవారు రోజూ ఈ జావను తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది. వేసవిలోనే కాదు కొందరికి ఎల్లప్పుడూ శరీరం వేడిగానే ఉంటుంది. దీంతో నోట్లో, నాలుకపై పుండ్లు ఏర్పడుతుంటాయి. ఇలాంటి వారు రోజూ బార్లీ జావను తాగితే సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను కరిగించడంలోనూ బార్లీ జావ అద్భుతంగా పనిచేస్తుంది. బార్లీ జావను రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా ఎల్‌డీఎల్ తగ్గి హెచ్‌డీఎల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రావు, హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**షుగర్ లెవల్స్‌కు..**

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో బార్లీ జావ ఎంతగానో దోహదపడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బాక్టీరియాను ఈ జావ పెంచుతుంది. షుగర్ ఉన్నవారు ఈ జావను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. ఇలా బార్లీ జావను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ చిటికెడు పసుపు నీరు.. ఎంతో మేలు!



ఆహారానికి రంగును జోడించడమే కాకుండా, పసుపును అనేక రకాల ఆరోగ్య పరిస్థితులకు చికిత్స చేయడానికి శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. ఇటీవలి అధ్యయనాలు దాని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను నిర్ధారించాయి. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి.

ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. శోథ నిరోధక లక్షణాలతో పాటు, పసుపు ఆరోగ్యానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్ కూడా. అటువంటి పరిస్థితిలో, ఉదయాన్నే ఖాళీ కడుపుతో పసుపు నీటిని తాగడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరం లభిస్తుంది. అనేక సమస్యల నుండి బయటపడవచ్చు. ఉదయాన్నే పసుపు నీళ్లు తాగడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసుకుందాం.

**పసుపు నీరు త్రాగడం వల్ల ఈ క్రింది ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి:**

రోగనిరోధక శక్తిని పసుపును రోగనిరోధక శక్తిని పెంచడానికి శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. అలాగే, పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల రోగనిరోధక శక్తిని బలంగా ఉంచడంలో సహాయపడుతుంది,.ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గ్యాస్ తగ్గుతుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉన్నట్లు కనుక్కోవడం జరిగింది.

రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది: ఖాళీ కడుపుతో పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహం ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపు కూడా ఇన్సులిన్ సెన్సిటివిటీపై సానుకూల ప్రభావాన్ని కలిగి ఉన్నట్లు కనుగొన్నారు. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

వాపును తగ్గిస్తుంది: పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంది, ఇది శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది, ఇది దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది: పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అంటే పసుపు నీరు త్రాగడం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సమర్థవంతమైన మార్గం. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, పసుపును ఆహారంలో చేర్చుకునే ముందు నిపుణులను సంప్రదించడం చాలా ముఖ్యం.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com